


www.manavaarthamirror.com

మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 129 — రంగారెడ్డి — శుక్రవారం 2 ,అక్టోబర్ ,2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వేల:4/రూ

# బీసీ రిజర్వేషన్ల జీవోల రద్దు



## ఏపీ స్థానిక ఎన్నికలపై హైకోర్టు కీలక తీర్పు

**ఆరు వారాల్లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశం**

**మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని హైకోర్టు స్పష్టీకరణ**

**వార్డుల పునర్విభజన, ఇతర అంశాలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన ధర్మాసనం**




ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 104, 1065లను రద్దు చేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఈ జీవోలు ఉల్లంఘిస్తున్నాయని స్పష్టం చేసింది. ఆరు వారాల్లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు, వార్డుల పునర్విభజన, ఎన్నికల వాయిదా తదితర అంశాలపై దాఖలైన పలు పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. బీసీలకు 34% రిజర్వేషన్లు **మిగతా 2లో...**

# లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

## యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని నరేంద్ర మోదీ




**నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని**

**సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని**

**భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ**మిగతా 2లో...**

# నెల రోజుల్లో డీఎస్సీ 2.0

**: అధికారులకు మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు**



నెల రోజుల్లోపు డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. నోటిఫికేషన్ విడుదల నుంచి పోస్టింగ్ **మిగతా 2లో...**

# బీసీ రిజర్వేషన్లకు అడ్డుకుంది గొడ్డలి పార్టీయే

## రేపే సుప్రీంకోర్టుకు వెళుతున్నాం: సీఎం చంద్రబాబు

**గత ప్రభుత్వంపై రేపల్లె సభలో చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు**

**రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వెంటిలేటర్‌పై పెడితే, తాము ఆక్సిజన్ అందించి కాపాడామన్న సీఎం**

**అమరావతిని ఎడారి, శ్మశానం అన్నారని.. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారని ఫైర్**

**బీసీల రిజర్వేషన్లకు గత ప్రభుత్వం కుట్రపూరితంగా అడ్డుపడిందని ఆరోపణ**

**స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నామని స్పష్టం**





గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేశారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బాపట్ల జిల్లా రేపల్లెలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు **మిగతా 2లో...**

# రాయలసీమ దశ మార్చేలా

## గ్లోబల్ హార్టికల్చర్ హబ్..

**రూ.1 లక్ష కోట్ల భారీ బడ్జెట్‌తో మూడు దశల్లో ప్రాజెక్టు అమలు**

**నేడు మదనపల్లెలో నిర్మల, చంద్రబాబు, పవన్ చేతుల మీదుగా పనుల ప్రారంభం**

**భారత్‌లోనే తొలి ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటుకు శంకుస్థాపన**




2లో.

# 'సర్'లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు

**: తెలంగాణ ప్రధాన ఎన్నికల కమిషనర్**

**65 లక్షల మంది నోటీసులకు సమాధానం ఇచ్చారని వెల్లడి**

**ఖైరతాబాద్ నియోజకవర్గంలో 80 వేల మందికి నోటీసులు ఇచ్చామన్న సుదర్శన్ రెడ్డి**

**సర్ ప్రక్రియను పొడిగించే ఉద్దేశం లేదని స్పష్టీకరణ**




2లో.

# రెండు డీఏలు మంజూరు

**ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ, డీఆర్ పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు**

**2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండింటికి ఆమోదం**

**డీఏల పెంపు వల్ల ప్రభుత్వ ఖజానాపై రూ. 2,500 కోట్ల అదనపు భారం**

దసరా పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండింటికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఉద్యోగులు, పెన్షనర్లకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ బకాయిలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు సమావేశమైన కేబినెట్ సానుకూల నిర్ణయం తీసుకుంది. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మీడియా ప్రతినిధులతో **మిగతా 2లో...**




# నిజమైన హీరో

**శరీరం నిండా కత్తిపోట్లు -శరీరం చిద్రమైనా డ్యూటీ మరిచిపోలేదు**

**అంటూ ట్రంప్ ప్రశంస -గర్వకారణమన్న ప్రధాని మోదీ**

**పైలట్ సాహసాన్ని కొనియాడిన నెతన్యాహు**

**మచ్చరు విజయవంతంగా శస్త్రచికిత్స ప్రాణాలకు ప్రమాదం లేదు**




2లో.

# హిందూ ధర్మాన్ని అవమానిస్తే ప్రతిఘటన తప్పదు

## - ఊర్కొండలో నిరసన.. బీజేపీ నాయకులు అరెస్టు



**కల్వకుర్తి అక్టోబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:-** హిందూ దేవుళ్లు, హిందూ ధర్మం పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం ఊర్కొండ మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేసే సందర్భంలో విషయం తెలుసుకున్న పోలీసులు బీజేపీ నాయకులను ముందసు గ అరెస్టు చేసి పోలీస్‌స్టే షన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ..హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీసే విధంగా ఒక హోదాలో ఉన్న వ్యక్తి మాట్లాడటం అవివేకం అన్నారు. హిందూ సమాజంలో చీలికలు తీసుకువచ్చే విధంగా వ్యాఖ్యలు చేయడం, ధనికులకు శ్రీరాముడు, పేదలకు శివుడు అంటూ, ఆర్యులు--ద్రావిడులు అనే అంశాలను ప్రస్తావిస్తూ హిందువుల మధ్య విభేదాలు సృష్టించే విధంగా మాట్లాడటం తగదన్నారు. పాలన పై దృష్టి పెట్టాల్సిందిపోయి దేవుళ్ళతో ఆటలాడడం సమంజసం కాదని ఆయన అన్నారు. హిందూ ధర్మం, దేవుళ్ల పట్ల గౌరవభావంతో వ్యవహరించాలని కోరారు. హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారీ ఆందోళనలు చేపడతామని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పరుశురాం, ఉప సర్పంచ్ శ్రీను, సందీప్, కొమ్ము శ్రీను, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ మంత్ -- అక్టోబర్ అవగాహన కార్యక్రమాలు

## - యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో ఫ్లాష్ వాక్, ప్రజా ప్రతిజ్ఞ

**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఆదేశాల మేరకు సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ మంత్ -- అక్టోబర్ సందర్భంగా భువనగిరి పట్టణంలో గురువారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాల్లో భాగంగా ఫ్లాష్ వాక్ మరియు ప్రజా ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి.ఎస్.పి రవీందర్ నాయకత్వం వహించగా, భువనగిరి టౌన్ సీఐ రమేష్, రూరల్ సి ఐ చంద్రబాబు, ఎస్ ఐ లు అనిల్, లక్ష్మీనరసయ్య తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ ఉ మీడియా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటిపి, పి ఐ ఎన్, సి వివి, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులు, ఫోన్




కాల్స్, మెసేజ్‌లు, నకిలీ వెబ్‌సైట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ, సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు కలిసి సైబర్ నేరాల నివారణ, వ్యక్తిగత సమాచార భద్రత, డిజిటల్ సురక్షిత వినియోగంపై ప్రజా ప్రతిజ్ఞ చేశారు. "ఆలోచించి క్లిక్ చేయండి -- ధృవీకరించి స్పందించండి -- సురక్షితంగా ఉండండి" అనే సందేశంతో సైబర్ భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు

# అనాధల ఆకలికి ఆయుష్షుగా నిలిచిన కృష్ణ గోపాల్ సేవాసమితి

## ఆయాన్ అగర్వాల్ జన్మదినం -300 మంది అనాధ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం.!



**వనస్థలిపురం మన వార్త మిర్రర్ ప్రతినిధి**వనస్థలిపురంలో అనాధ పాఠశాలలో కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో అమరిక నివాసి ఆయాన్స్ అగర్వాల్ 9 వ జన్మదిన వేడుకలను అనాధ పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. అయాన్స్ జన్మదినం సందర్భంగా పాఠశాలలోని 300 మంది విద్యార్థులకు అల్పాహారాన్ని అందించారు విద్యార్థులు, కృష్ణ గోపాల్ సేవాసమితి సభ్యులు కేక్ కట్ చేయించి ఆయాన్స్ అగర్వాల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ అమెరికాలో ఉన్న ఆయన్స్ అగర్వాల్ తన పుట్టినరోజు సందర్భంగా సేవ చేయాలనే లక్ష్యంతో సప్త సవ ఓద్రాలు దాటి ఇక్కడి అనాధ పాఠశాల విద్యార్థులకు ఒక పూట భోజనం పెట్టడం అభినందనీయమని అయాన్స్ అగర్వాల్ ని అభినందించారు ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవాసమితి సభ్యులు, అధికారులు ు పాల్గొన్నారు

# కుషాయిగూడ లో అనధికార డంపింగ్ యాడ్ ను ఎత్తేయాలి

## అగ్ని ప్రమాదాలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి



**కాప్రా, వార్త మిర్రర్, అక్టోబర్ 1 :** కుషాయిగూడలో తరచూ భారీ అగ్ని ప్రమాదాలకు కారణం అవుతూ ఎం ఎం సి ఆధ్వర్యంలో అనధికారికంగా కొనసా గుత ు న్న డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని పరిసర కాలనీలు, బాధిత నిరుపేద కుటుంబాలు డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం కాలనీ కమిటీల సమాఖ్య సిసిఎస్ ఆధ్వర్యంలో పరిసర కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఇంటింటి చెత్త సేకరించే నిరుపేద కుటుంబాలు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టా రు. డంపింగ్ యార్డ్ లో బుధవారం సాయంత్రం అగ్ని ప్రమాదం జరిగి కుషాయ ుగూడ పోలీసులు అగ్నిమాపక సిబ్బంది సంయుక్తంగా మూడు నాలుగు ఫైర్ ఇంజన్లతోటి మంటలను ఆర్పినప్పటికిని 24 గంటలు గడిచినప్పటికిని గురువారం సాయంత్రం కూడా దట్టమైన పొగలతో మంటలు రాజుకుంటుండడంతో ఆ పక్కన నివాసం ఉంటున్న కుటుంబాలు భయంతో వణుకుతున్నారు. మల్కాజ్గిరి మున్సి పల్ కార్పొరేషన్ కాప్రా సర్కిల్, మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్ ఉప్పల్ జోన్ కుషాయిగూడ పోలీస్ అధికారులు స్పందించి అనధికార డంపింగ్ యార్డ్ ను ఎత్తేసి గురువారం చీకటి సమయంలో రాజుకుంటున్న పొగ మంటలపై దృష్టి సారిం చాలని బాధితులు ముక్తకంఠంతో నినదించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, న్యూ వాసవి శివ నగర్ అధ్యక్షులు భాస్కర్ పటేల్, చలమారెడ్డి, రమణ, ఏనుగు లక్ష్మారెడ్డి, రాజు, ఇంటింటి చెత్త సేకరించే కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టిన టౌన్‌ప్లానింగ్ అధికారులు

**కాప్రా, వార్త మిర్రర్, అక్టోబర్ 1 :** నాచారం సర్కిల్ పరిధి లోని హెచ్‌బీ కాలనీ కృష్ణనగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి గురువారం కూల్చివేతలు చేపట్టారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్ కల్యాణి రాణి ఆదేశాల మేరకు టీపీఎస్ తుల్జాసింగ్ ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఈ చర్యలు చేపట్టారు. నాచారం సర్కిల్ పరిధిలోని కృష్ణనగర్‌లో కమర్షియల్ భవనానికి సంబంధించిన పెంట్‌హౌస్, పార్కింగ్ ప్రాంతాల్లో చేపట్టిన నిర్మాణాల అనుమతులను అధికారులు పరిశీలించారు. అనుమతులకు విరుద్ధంగా ఉన్న నిర్మా ాలను గుర్తించి కూల్చివేశారు. పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాలను ఇతర అవసరాలకు వినియోగించడం, అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం వంటి ఉల్లంఘనలను ఉపేక్షించబోమని అధికారులు స్పష్టం చేశారు. భవన నిర్మాణదారులు సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందిన మేరకే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందుతున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలు, ఆక్రమణలపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనపై ఫిర్యాదులు అందిన వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన కూల్చివేత చర్యలు చేపడతామని హెచ్చరించారు.





## చిట్టి చేతులతో బోనమెత్తిన

# చిన్నారి

**చౌటుప్పల్, మన వార్త మిర్రర్**

ఆడి, పాడే వయస్సులోనే అమ్మ వారిపై అపారమైన భక్తి తో చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి లోని ఇంద్రపాల ముత్యాలమ్మ దేవాల యం వద్ద సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన ఆవుల రాజు యాదవ్, మౌనిక యాదవ్ ల కుమార్తె ఏడాదిన్నర వయస్సు కలిగిన ఆవుల నైషితా రాజ్ యాదవ్ బోనాన్ని సమర్పించారు.

# సౌమ్య వైద్య విద్యకు ఆర్థిక చేయూత



**కల్వకుర్తి, అక్టోబర్ 1వార్త మిర్రర్ ప్రతినిధి:-** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన సౌమ్య వైద్య విద్యలో సీటు సాధించడంతో రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ఆమెను అభినందించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన సౌమ్య వైద్య విద్యను అభ్యసించేందుకు అవసరమైన ఖర్చుల కోసం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. విద్యాభ్యాసంలో సౌమ్యకు తన వంతు సహకారం అందిస్తానని ఉప్పల వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ వట్టేపు బాలయ్య, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు రుక్మొద్దీన్, హాజిలాపూర్ సర్పంచ్ సిద్ధగొని రమేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కర్ణాకర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, వర్కాల దేవయ్య, మాణిక్యరావు, వాటం రవి, ఉప్పల వెంకటేష్ అనుచరుడు వంశీ తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీలో మోదీ చిత్రపటం

**కల్వకుర్తి, అక్టోబర్ 1వార్త మిర్రర్ ప్రతినిధి:-** వెంకటాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బీజేపీ సీనియర్ నాయకులు బండెల రామ చంద్రారెడ్డి బూత్ కమిటీ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సభ్యులు కృష్ణారెడ్డి తో కలిసి గ్రామ సర్పంచ్ సుగుణమ్మను శాలువాతో సన్మానించారు. అనంతరం సర్పంచ్ చేతుల మీదుగా ప్రధానమంత్రి నరేం ద మోదీ చిత్రపటాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# కుమ్మరిపల్లి లో ఘనంగా పోషణ మాస ఉత్సవాలు



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ సెక్టార్ సమావేశము , పోషణ మాస ఉత్సవాలు కుమ్మరి పల్లెలో సెక్టార్ సూపర్వైజర్ రాధా సమక్షంలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమనికి జయప్రద సిడిపిఓ హాజరై సెక్టార్ మీటింగ్ యొక్క ఉద్దేశాన్ని వివరించారు. టీచర్స్, ఆయాలు సమయపాలన పాటిస్తూ, ప్రీస్కూల్ కార్యక్రమాలు సెలబస్ ప్రకారశీ నిర్వహించుకుంటూ, మెనూ ప్రకారం ప్రతిరోజు రుచిగా, శుభ్రంగా భోజనం తయారుచేసి పిల్లలకు, తల్లులకు పెట్టాలని సూచించినారు. తదుపరి రేపు గాంధీ జయంతి సెలవు ఉన్నందున అద్వాన్నా గాంధీ మహాత్ముని వేషధారణతో పిల్లలను తయారు చేసి గాంధీ మహాత్ముని యొక్క విశిష్టతను, సేవలను తల్లులకు, పిల్లలకు తెలియజేయడం జరిగింది. ఐ సి డి ఎస్ స్థాపించిన రోజు కూడా అక్టోబర్ సెకండ్ కాబట్టి ఐ సి డి ఎస్ అనే మహా రుక్షంలో జరుగుతున్న కార్యక్రమాలన్నీ గూర్చి సెలబ్రేషన్ చేసుకోవడం జరిగింది. పోషణ మాస్ ఉత్సవాల సందర్భంగా టీచర్స్ ,మహిళలతో కలిసి కూరగాయలు, ఆకు కూరలు, పూలతో బతుకమ్మను పేర్చి పోషణ మాసొచ్యాల పాటను ఉయ్యాల పాటగా మార్చుకుని చాలా చాలా సందడిగా ఆనందంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, మహిళా టీచర్స్, అంగన్వాడీ టీచర్స్, మహిళలు హాజరైనారు.

# డ్రైనేజీ ఏర్పాట్లపై మున్సిపల్ చైర్మన్ పరిశీలన



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రజలకు డ్రైనేజీ సౌకర్యం మెరుగుపరిచే దిశగా చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలోని 10,8 వార్డుల్లో మురికి కాలువ ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాన్ని, అంతర్గత విద్యుత్ పోల్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిశీలించి, డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన స్థలం, నీటి ప్రవాహ మార్గం, స్థానిక పరిస్థితులపై సిబ్బందితో చర్చించారు. వర్షాకాలంలో మురుగు నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపేలా డ్రైనేజీ పనులు చేపట్టాలని సూచించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్న చైర్మన్ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, కౌన్సి లర్లు పల్లికొండ గంగాధర్, రాకేష్ నాయక్, మచ్చ గంగలక్ష్మి, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి, ఎలిగేటి అనిల్, మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, మున్సిపల్ సిబ్బంది ఫయాజ్, వినయ్, విద్యుత్తు సిబ్బంది, వార్డు ప్రజలు, పాల్గొన్నారు.

# పరిసర గ్రామాల్లో నిరుపేదల విద్యాభివృద్ధికి దివిస్ పరిశ్రమ చేస్తున్న కృషి అభినందనీయం

**- సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్**



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 01** పరిసర గ్రామాల్లో నిరుపేదల విద్యాభివృద్ధికి పరిశ్రమ చేస్తున్న కృషి అభినందనీయమని సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలోని మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అనంతరం దివిస్ పరిశ్రమ సహకారంతో రూ.50,53,560ల విలువైన 1,25,270నోట్ పుస్తకాలను సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పరిసర గ్రామాల అభివృద్ధికి, నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దివిస్ పరిశ్రమ సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనూప్ రెడ్డి,వార్డ్ మెంబర్ అమరావతి,ఛైర్మెన్ సుగుణమ్మ మరియు దివీస్ పరిశ్రమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# తాజ్ పూర్ లో పరిశుభ్రత కోసం- గ్రామ ప్రజల ప్రతిజ్ఞ

**-సర్పంచ్ సొంత ఖర్చులతో అత్యాధునిక సౌకర్యాల రూపకల్పన- తాజ్ పూర్ అభివృద్ధి**

**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో జాతీయ ఆరోగ్య మిషన్ స్వచ్ఛ భారత్ కార్యక్రమాలలో భాగంగా "స్వచ్ఛత హి సేవ 2026- 17 సెప్టెంబర్ 2 అక్టోబర్ కార్యక్రమంలో భాగంగా తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ గారి ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న జిల్లా మండల స్థాయి అధికారులు అయిన డిపిఓ శ్రీ శ్రీనివాస్ రెడ్డి, డి ఎల్ పి ఓ శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ డి ఆర్ డి ఏ సురేందర్, ఏపీవో శ్రీ బాలస్వామి, సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్ ,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పలువురు ఫీల్డ్ అసిస్టెంట్ లు, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు మరియు సమభావన సంఘాల మహిళలు, యువజన సంఘాల నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు,పారిశుధ్య సిబ్బంది తో కలిసి ఈ రోజు తాజ్ పూర్ గ్రామంలో ప్రధాన రహదారి మరియు వార్డులలోని రోడ్లను ఊడ్చి చెత్త, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను సూచించిన చెత్త డబ్బాలలో వేసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది...ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరితో పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ




పాటించవలసిన నియమాలతో కూడిన ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ గ్రామ ప్రజలనుద్దేశించి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన భాద్యత మనందరిది అన్నారు.. 'ఏక్ దిన్ ఏక్ గంటా ఏకీ కామ్' విధానంతో స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో పాల్గొనాలని స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ తాజ్ పూర్ - ఆరోగ్యకరమైన తాజ్ పూర్ లక్ష్యంగా గ్రామ ప్రజలు ఈ స్వచ్ఛతా కార్యక్రమాల్లో భాగస్వాములై సహకరించాలని కోరడం జరిగింది

# రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

**- విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం ముందు బీజేపీ ధర్నా**



**సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 1 (వార్త మిర్రర్ )** నారాయణపురం: రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించి, అనంతరం భారీ ర్యాలీగా విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం, సబ్‌స్టేషన్ వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరువీరారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే ప్రస్తుతం రైతులకు సరిపడా విద్యుత్ అందడం లేదని ఆరోపించారు. కేవలం ఆరు, ఏడు గంటల విద్యుత్ సరఫరాతో పంటలు చేతికొచ్చే సమయంలో పొలాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం వద్ద సుమారు మూడు గంటల పాటు నిరసన కొనసాగించారు. కార్యాలయంలో అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో తమ డిమాండ్లపై స్పష్టమైన హామీ వచ్చే వరకు కదిలేది లేదని బీజేపీ శ్రేణులు అక్కడే బైఠాయించారు. కొద్దిసేపు అర్ధనగ్న ప్రదర్శన కూడా నిర్వహించి నిరసన తెలిపారు.ఈ క్రమంలో విద్యుత్ శాఖ ఏఈడీ బీజేపీ నాయకులతో ఫోన్‌లో మాట్లాడి, రేపటి నుంచి రైతులకు 12 గంటల నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకుంటామని, అందుకు తనదే బాధ్యత అని హామీ ఇచ్చారు. దీంతో బీజేపీ నాయకులు తమ నిరసన కార్యక్రమాన్ని విరమించారు.రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి,జిల్లా కార్యవర్గ సభ్యులు వంగరి రఘు, భాస్కర నరసింహా గౌడ్,జిల్లా నాయకులు జక్కర్తి బిక్షపతి, ఆత్మూరి రాములు,తంగేళ్ల సత్తయ్య,మాజీ సర్పంచ్,గడ్డం స్వామి,మండల ఉపాధ్యక్షులు కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్, సుర్వి వెంకటేష్ గౌడ్,మండల కార్యదర్శి కోడూరు బీరయ్య, జక్కర్తి నరసింహ, యువమోర్చా మండల అధ్యక్షుడు గిరిబాబు గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కుకుడాల మహేందర్ రెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు నెల్లికంటి శ్రీశైలం యాదవ్,దళిత మోర్చా మండల అధ్యక్షుడు బోడ అనిల్ కుమార్,గౌర్ల కాపరుల సెల్ మండల కన్వీనర్ నర్రి నరసింహ,గీతా సెల్ మండల కన్వీనర్ చెరుకు కిషన్ గౌడ్, చేనేత సెల్ మండల కన్వీనర్, గూడెల్లి బాలరాజు,వావిల్లపల్లి ఉపసర్పంచ్ మెరుగు సైదులు, భూసా శీను,గూడూరు ఇంద్రసేనారెడ్డి,బద్దం యాదయ్య గౌడ్, వీరమల్ల జంగయ్య గౌడ్,మొగుదాల స్వామి గౌడ్,సుర్వి కుమార్ గౌడ్ సుర్వి వెంకటేష్ గౌడ్ బూత్ అధ్యక్ష కార్యదర్శులు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెమికల్ పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతాంగానికి తగిన నష్టపరిహారం చెల్లించాలి..

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్..**

**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 01** పోచంపల్లి మండలం పరిధిలోని అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాలలో కొనసాగుతున్న కెమికల్ పరిశ్రమల వల్ల స్థానిక ప్రజలు, రైతాంగం తీవ్ర నష్టాన్ని , అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆ పరిశ్రమలను ప్రభుత్వం వెంటనే మూసివేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెమిక ల్ పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతాంగానికి తక్షణం నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని సూచించారు. గురువారం పోచంపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాలలో ఉన్న కెమికల్ పరిశ్రమ లను ఎత్తివేయాలని, పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాలల నుండి చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం వరకు 11 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించుకుంటూ ఆర్డిఓ కార్యాలయం ముందు నిర్వహించిన మహాధర్నకు ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ఈ కెమికల్ పరిశ్రమల నుండి వెలువడుతున్న విషపూరిత రసాయనాలు, పొగ, వ్యర్థాల కారణంగా వాయు, నీటి కాలుష్యం కోరలు చాచిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్యం వల్ల వ్యవసాయ భూములు, పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. పండించిన పంటలు కూడా విషతుల్యంగా మారుతున్నాయని తెలిపారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేతివృత్తులపై ఆధారపడిన వృత్తిదారులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల నుంచి వదిలే వాయువుల్లో 12 రకాల ప్రమాదకరమైన రసాయనాలు గాలిలో కలుస్తున్నాయని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సి.పి.సి.బి.) అధికారులు గుర్తించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ కాలుష్య గాలిని పీల్చడం వల్ల స్థానిక ప్రజల ం క్యాన్సర్, చర్మవ్యాధులు, నాడీ వ్యవస్థ దెబ్బతినడం, కిడ్నీ సమస్యలు వంటి అనేక ప్రాణాంతక రోగాల బారిన పడుతున్నారని మండిపడ్డారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీల్లో స్థానికులకు అవకాశం కల్పించకపోవడం, నష్టపోతున్న రైతులను గుర్తించకపోవడం దారుణమన్నారు. కాలుష్యానికి కారణమవుతున్న ఈ కెమిక ల్ పరిశ్రమలను తక్షణమే ఇక్కడి నుండి తరలించాలని, అలాగే కాలుష్యం వల్ల నష్టపోయిన రైతాంగానికి పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశ్రమల కాలుష్యం వల్ల పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. 2019 నాటి కమిటీ సూచనల ప్రకారం సంవత్సరానికి ఎకరానికి రూ. 52,000 చొప్పున తక్షణమే చెల్లించాలి. అలాగే, పరిశ్రమల యా జమాన్యాలు కలెక్టర్ కార్యాలయంలో 2021లో జమ చేసిన రూ. 23 లక్షల పంట నష్టపరిహారాన్ని వెంటనే రైతులకు పంపిణీ చేయాలి డిమాండ్ చేసినారు పొల్యూషన్ మరియు రైతుల నష్టాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీల్లో గ్రామ రైతులకు, ప్రజలకు అవకాశం కల్పించాలని,




ప్రజా అభిప్రాయాలను సేకరణ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. నష్టపోయిన రైతులను గుర్తించడం కోసం వెంటనే రీ-సర్వే చేపట్టాలి. కాలుష్య ప్రభావిత భూములు, పంటలు, నీటి వనరులు మరియు జీవనోపాధి నష్టాలను సమగ్ర ంగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన పెద్ద ఎత్తున కొనసాగిస్తా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా మాట్లాడుతూ పర్యావరణ నిబంధనలను ఉల్లంఘిస్తున్న పరిశ్రమలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి హాని కలగకుండా చూడాలని డిమాండ్ చేసినారు. పరిశ్రమల వల్ల కలుషితమైన భూగర్భ జలాలు, చెరువులు, బోరుబావులు మరియు ఇతర నీటి వనరులను శాస్త్రీయంగా పరీక్షించి, నివారణ చర్యలు చేపట్టాలి. పరిశ్రమల నుండి వెలువడే విషపూరిత వాయువులు, పొగ మరియు రసాయన వ్యర్థాలపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ కాలుష్యాన్ని నియంత్రించాలని అన్నారు. అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామా ల ప్రజలకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిం చాలని, కాలుష్యం వల్ల ప్రజల ఆరోగ్యంపై పడుతున్న ప్రభావాన్ని గుర్తించేందుకు సమగ్ర ఆరోగ్య సర్వే చేపట్టాలని, కాలుష్యం వల్ల రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తి దారులు కోల్పోతున్న జీవనోపాధిపై ప్రత్యేకంగా అధ్యయనం చేసి, వారికి తగిన నష్టపరిహారం మరియు పునరావాస సహాయం అందించాలి సూచించారు. ండల కార్యదర్శివర్గ సభ్యులు సిపిఎం ప్రసాదం విష్ణు అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరు గు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, సిపిఎం పోచంపల్లి వ ండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, చౌటుప్పల్ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, చౌటుప్పల పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గడ్డం వెంకటేష్,రాయగీర్ కిష్టయ్య, సిపిఎం పోచంపల్లి మండల కార్యదర్శివర్గ సభ్యులు పగిల్ల లింగారెడ్డి, మంచాల మధు చౌటుప్పల్ మండలం కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి చింతల సుదర్శన్, సీపీఎం నాయకులు బండారు నరసింహ, ఆదిమూలం నందీశ్వర్ పొట్ట శ్రీనివాస్ బోధస్ వెంకటేష్ కొండే శ్రీశైలం, గ్రామ ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# సొంత నిధులతో పాటు దాతల సహకారంతో శ్రీరాముల వారి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, ప్రహరీ గోడ, నవగ్రహాల మండపం నిర్మాణం...

**- ఆలయ సేవలో ఆదర్శంగా నిలుస్తున్న ఎరుకల సంధ్యా--రాందాస్ గౌడ్ దంపతులు**



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతి నిది అక్టోబర్ 1**

భక్తి ఒకరి సంకల్పంగా మొదలై.. దంపతుల సేవా సంకల్పంగా మారితే ఆ ఫలితం తరతరాలకు నిలిచిపోతుంది. భర్త అడుగుజాడల్లో నడుస్తూ భార్య కూడా ఆధ్యాత్మిక సేవలో భాగస్వామిగా నిలుస్తూ, ఆలయాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తున్న చిన్నకొండూరు శ్రీ రామలింగేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎరుకల సంధ్యా--రాందాస్ గౌడ్ దంపతులు భక్తి సేవకు ఆదర్శంగా నిలుస్తున్నారు.చౌటుప్పల్ మండలం గ్రామ చిన్నకొండూరులోని శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో గర్భగుడి పక్కనే శ్రీ రాముల వారి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. వీటితో పాటు ఆలయ ప్రాంగణానికి ప్రహరీ గోడ, నవగ్రహాల మండపం నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనులకు ఎరుకల సంధ్యా--రాందాస్ గౌడ్ దంపతులు తమ సొంత నిధులను వెచ్చించడంతో పాటు దాతల సహకారాన్ని తీసుకుంటూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

**భర్త అడుగుజాడల్లో నడుస్తూ..**

ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల విషయంలో భర్త రాందాస్ గౌడ్ ముందుకు అడుగు వేస్తే.. ఆ అడుగులకు తోడుగా నిలుస్తూ భార్య ఎరుకల సంధ్య కూడా అదే సేవా మార్గంలో నడుస్తున్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు భక్తి, ఆధ్యాత్మిక సేవకు ప్రాధాన్యత ఇస్తూ భర్తకు అండగా నిలుస్తున్నారు.భర్త చేస్తున్న సేవా కార్యక్రమాలకు తోడుగా నిలుస్తూ, ఆలయాల అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉంటూ "భర్త అడుగుజాడల్లో భార్య.. సేవా మార్గంలో దంపతులిద్దరూ" అనే విధంగా ఎరుకల సంధ్యా--రాందాస్ గౌడ్ దంపతులు ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు.ఒక్క ఆలయానికే **పరిమితం కాని సేవాభావం**

చిన్నకొండూరు శ్రీ రామలింగేశ్వర దేవాలయ అభివృద్ధితో పాటు పలు గ్రామాల్లోని దేవాలయాలకు కూడా ఎరుకల సంధ్యా--రాందాస్ గౌడ్ దంపతులు అనేక సందర్భాల్లో విరాళాలు అందిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకరిస్తున్నారని స్థానికులు తెలిపారు.ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు దేవాలయాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించడం ద్వారా ఆధ్యాత్మిక సేవను సామాజిక బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.

**దసరా నాటికి సరికొత్త శోభ**

ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేసి దసరా పండుగ నాటికి ఆలయ అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేయాలనే సంకల్పంతో ఎరుకల సంధ్యా--రాందాస్ గౌడ్ దంపతులు కృషి చేస్తున్నారు.శ్రీ రాముల వారి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, నవగ్రహాల మండపం, ప్రహరీ గోడ నిర్మాణాలు పూర్తయితే శ్రీ రామలింగేశ్వర దేవాలయ ప్రాంగణం మరింత సుందరంగా, ఆధ్యాత్మిక శోభతో కళకళలాడనుంది.భర్త అడుగుజాడల్లో భార్య.. ఇద్దరి సంకల్పానికి దాతల సహకారం.. అందరి భాగస్వామ్యంతో ఆలయ అభివృద్ధి.. ఇలా భక్తి, సేవ, దాతృత్వాన్ని కలగలిపి ముందుకు సాగుతున్న ఎరుకల సంధ్యా--రాందాస్ గౌడ్ దంపతుల కృషి భక్తులకు స్ఫూర్తిగా

# దుర్గాదేవి ఉత్సవ కమిటి నూతన కార్యవర్గం ఎన్నిక



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటి సభ్యులు అందరు కలిసి 2026 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా సామంతుల రాజారెడ్డి, ఉపాధ్యక్షులు గా గజేంగి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా కోల కుమార్, కోశాధికారి గా కొమురెల్లి రవి, సహ కార్యదర్శి గా జోగినిపెల్లి తిరుపతి గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దుర్గాదేవి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. కులమతాలకు అతీతంగా గ్రామ ప్రజలు ఐకమత్యంతో ఉత్సవాల్లో పాల్గొంటూ భక్తి, సోదరభావాన్ని చాటుతున్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది కూడా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఘనంగా బలరామ జయంతి, రైతు దినోత్సవ వేడుకలు



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1**బలరామ జయంతిని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా రాయికల్ మండలశీ లోని లింగాపూర్, నిర్మల్ జిల్లా కడెం మండలం లో నవాబ్ పేట్, లక్ష్మీపూర్, చిన్న బెల్లాల లో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో గురువారం రోజున బలరాం జయంతి, రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు జెండాను ఎగురవేసి బలరాముడికి పూజలు నిర్వహించారు. అనంతరం రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జోనల్ అధ్యక్షులు రావుల లింగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తిరుమల శంకర్, మండల అధ్యక్షులు బొడ్డం శైలేందర్ రెడ్డి, గ్రామశాఖ కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ మాతృమూర్తి మృతి పట్ల చౌటుప్పల్ మండల రిపోర్టర్ల సంతాపం..

**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది అక్టోబర్ 01**

మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మాతృమూర్తి పబ్బు వజ్రమ్మ మృతి పట్ల చౌటుప్పల్ మండల రిపోర్టర్లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రాజు గౌడ్‌ను పరామర్శించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం వజ్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.పబ్బు వజ్రమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని చౌటుప్పల్ మండల రిపోర్టర్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల రిపోర్టర్లు పాల్గొని రాజు గౌడ్ కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొలి వార్త రిపోర్టర్ కూచిమల్ల భగవంత, తొలి అక్షరం రిపోర్టర్ దోర్నాల గజేందర్, వార్త మిర్రర్ రిపోర్టర్ ఆరుట్ల లింగస్వామి,విశాలాభారతి రిపోర్టర్ తుమ్మల నాగరాజు రెడ్డి, విజయ క్రాంతి రిపోర్టర్ నీళ్ళ శంకర్ పాల్గొన్నారు



# టీచర్స్ ,ఆయాలు కచ్చితంగా సమయపాలన పాటించాలి



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1**జగిత్యాల అర్బన్ మూడవ సెక్టార్ సమావేశము 32వ వార్డులో సెక్టర్ సూపర్వైజర్ స్వరూపరాణి సమక్షంలో నిర్వహించగా జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై సమావేశం యొక్క ఉద్దేశాన్ని వివరించారు. టీచర్స్ ,ఆయాలు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కచ్చితంగా సమయపాలన పాటిస్తూ యూనిఫాంలో ఉండాలని, సేలబస్ ప్రకారం ప్రీస్కూల్ కార్యక్రమాలు చేయించి పిల్లల హాజరు పెంచుకోవాలని, మెనూ ప్రకారం రుచిగా శుభ్రంగా భోజనం తయారు చేసి పిల్లలకు, తల్లులకు పెట్టాలని నెలకొకసారి ఒకటవ తేదీ నుండి 5వ తేదీలోగా వార్డ్ కౌన్సిలర్స్ సమక్షంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ మీటింగ్ పెట్టి సెంటర్ కు సంబంధించిన విషయాలు పైన చర్చించుకోవడం, తీర్మానించుకోవడం, రికార్డు రాసుకోవడం చేసి బాలమృతం ప్యాకెట్ తల్లులకిచ్చి పిల్లల బరువులు, ఎత్తులు కచ్చితంగా తీసి లోప పోషణ గుర్తించి ఆహార, ఆరోగ్య విషయాల గూర్చ అవగాహన కల్పించి ఆరోగ్య పరీక్షలు చేయించాలని కేంద్రాల తరపున ఇటువంటి సమస్యలు ఉన్న తమరు దృష్టికి తీసుకురావాలని వివరించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ జయప్రద, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ మధుకర్, 25 మంది టీచర్స్ హాజరైనారు.

# ఎమ్మెల్యే ను కలిసిన కలిసిన నూతన మున్సిపల్ మేనేజర్



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 1** జగిత్యాల మున్సిపల్ మేనేజర్ గా నూతనంగా నియామకమైన సుష్మా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్య ప్రణవ్, సమిండ్ల శ్రీనివాస్, కౌన్సిలర్ కూతురు శేఖర్, సీనియర్ నాయకులు బండ శంకర్, తదితరులు ఉన్నారు.

# చట్టసభలకు బిసిలు పనికిరారా!

**- బీసీలపై ఉన్న ప్రేమ ఇదేనా?**
**- బిజెపి నాయకులు నలువాల తిరుపతి, మర్రిపెల్లి సత్యమ్.**

**వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 1**జగిత్యాల: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ల విషయంలో బిజెపి అడ్డుపడుతుందని బీసీల నోటికాడి ముద్ద లాక్కుంటుందని గతంలో వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి త్వరలో ఎన్నికలు జరుగనున్న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు బీసీలకు అవకాశం ఇవ్వకుండా అగ్రవర్ణాలకు ఇవ్వడం ఏంటని బీసీలు చట్టసభలకు పనికి రారా అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలను మంత్రి పదవి ప్రభుత్వ సలహాదారులుగా పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా ఎందుకు నియమించలేదని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, కార్యాలయ కార్యదర్శి జంబర్తి దివాకర్, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు ఇట్నేని రమేశ్, గర్వందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో ఏబీఆర్ఎస్ఎం జాతీయ కార్యవర్గ సమావేశం

**అక్టోబర్ 3న 'శిక్షా భూషణ్' సన్మాన కార్యక్రమం**

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్** 1: అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ (ఏబీఆర్ఎస్ఎం) ఆధ్వర్యంలో అక్టోబర్ 2 నుంచి 4వ తేదీ వరకు హైదరాబాద్‌లో జాతీయ కార్యవర్గ కమిటీ (ఎన్ఈసీ) సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ సహ-సర్కార్యవాహ్ శ్రీ ముకుంద సి.ఆర్. ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, ఏబీఆర్ఎస్ఎం జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ నారాయణ్‌లాల్ గుప్తా అధ్యక్షత వహించనున్నారు.అక్టోబర్ 3న సాయంత్రం 5.30 గంటల నుంచి నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ సెంటర్‌లో 'అఖిల భారతీయ శిక్షా భూషణ్ సన్మాన్ సమారోహ్' నిర్వహించనున్నారు. విద్యారంగానికి విశిష్ట సేవలు అందించిన ముగ్గురు ప్రముఖులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించనున్నారు. వారిలో యూజీసీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఎం. జగదీశ్ కుమార్, ఐఐఎం బెంగళూరు మాజీ ప్రొఫెసర్, డీన్ ప్రొఫెసర్ బి. మహాదేవన్, విజ్ఞాన విహార ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మాజీ ప్రిన్సిపాల్ శ్రీ డి. రామకృష్ణ రావు ఉన్నారు.